# ● కొత్త రచయితలు

## లవ్ స్టోరి



స్కూటర్ రివ్వున వచ్చి లాడ్జ్ ముందు ఆగింది. 'దివాకర్' స్కూటర్ పార్క్ చేసి "పద దివ్యా" అన్నాడు.

"అదేమిటి ఇంట్లో వాళ్ళకి సినిమాకి వెళ్తాం అని చెప్పి కదా తీసుకువచ్చారు" ఆశ్చర్యంగా అడిగింది.

"అవుననుకో... సినిమాకని వచ్చిన మనకు పెద్దలు మూడు గంటలు కేటాయించారు. ఆ గంటలలోపే ఇంటికి నువ్వు చేరతావు కదా, అది నా బాధ్యత. చాలా...?" అంటూ ఆమె చెయ్యి పుచ్చుకుని లోనికి నడిచాడు. రూమ్ తీసుకున్నాడు. దివ్య కదంతా అయోమయంగా వుంది. రూమ్‌లో కూర్చుంటూ "ఎందుకిప్పుడు ఇక్కడికి తీసుకు వచ్చారు?" అంది అనుమానంగా.

"చెప్తానుగా. కంగారెందుకు... ఏం భయమేస్తోందా?" నవ్వుతూ బుగ్గ మీద చిటికేస్తూ అన్నాడు. షర్ట్ విప్పి హేంగర్‌కి తగిలించి వచ్చి మంచం మీద కూర్చుంటూ దివ్య

# ప్రేమ గుడ్డిది

చెయ్యి నందుకుని దగ్గరగా లాక్కున్నాడు.

"ఏమిటిదంతా" అంది కాస్త దూరం జరుగుతూ దివ్య.

"పిచ్చి మొద్దూ నీ కన్నీ అనుమానాలే.. చెప్పాలా, అన్నీ చేసి చూపిస్తేనే కానీ నీకు అర్థమవవా?" అంటూ వెళ్ళి తలుపు గెడ పెట్టి వచ్చాడు. దివ్యని గట్టిగా కౌగిలించుకున్నాడు.

"ఛీ... ఏమిటి మీరు చేసేది... మీరు ఏదో సభ్యతా, సంస్కారం వున్న వారని, నిజా యితీ గలవారని అనుకుని మిమ్మల్ని ప్రేమించాను. ఎంతో కష్టపడి పెద్దల్ని ఒప్పించాను. అంతలోనే ఇంత కంగారు పుట్టు కొచ్చిందా నా శీలాన్ని దోచ టానికి?" ఆవేశంగా అరిచి, అతన్ని విదిల్చికొట్టింది.

"ఇప్పుడేం జరిగిందని, ఏం కొంప మునిగిందని అలా ఆవేశ పడుతున్నావు? మనం ప్రేమించుకున్నాం. అందుకు పెద్దలు అంగీకరించారు పెళ్ళికి! ఇంకేం- నాడు జరగవలసిన ముచ్చట నేడు ముందుగా జరుపుకోటం తప్పా? అయినా - ఇదో కొత్త వెరైటీ ప్రేమలో! మనం ఎన్నో 'లవ్ స్టోరీ'లు వింటున్నాం, చూస్తున్నాం. అందులో మనదో వెరైటీ దట్సాల్. అంతే. ఆ మాత్రానికే అంత రైజ్ అయి పోవాలా?

"ఛీ... సిగ్గులేదు... చేసే వెధవ పనిని సవరించి క్వాలిటీగా నచ్చ చెప్పకోటానికి?" చీదరించుకుంది.

"ఏమిటీ తప్పించుకుంటున్నావు! మనం ఆఫ్టరాల్ ఏ వస్తువైనా, పదార్థాలైనా, ఫర్నీచరైనా, బట్టలైనా కొనాలంటేనే పది రకాలుగా ఆలోచించి, అనేక రకాలుగా టెస్ట్‌లు చేసి, బేరసారాలాడి, ముందుగా రుచి చూసి నచ్చితేనే కొంటాం. అలాంటిది- లైఫంతా మోయవలసిన, భరించవలసిన పార్టనర్‌ని టెస్ట్ చేయటంలోను, ముందుగా శీలం పరీక్ష చేయటంలోను, అసలు ఆడతనం ఎంత వరకూ వుందో తెలుసుకోవటంలోను తప్పేంవుంది! అదయినా పెద్దలు కుదిర్చే పెళ్ళికి గుడ్డిగా తాళి కట్టడం, పశువులా కాపురం చేయటం తప్పితే, ప్రేమించుకున్న వాళ్ళకే ఇలాంటి సదవకాశం వుంటుంది కదా! అలాంటప్పుడు మనం మన అవకాశాన్ని ఎందుకు ఉపయోగించకూడదు?" రెట్టింపు కంఠంతో అడిగాడు ఆవేశంగా.

"ఏం, ఎలాగూ ప్రేమించిన నేరానికి, పెద్దలకు తెలియదు కదా, అనుభవించి రుచిగా లేదనో, శీలం మంచిది కాదనో, ఇంకెందరితో ముందుగా ఇలా అనుభవం పొంది వాళ్ళచే వది లించుకోబడ్డావు అనో అందా మనా... మీరెందరిని ఇలా ప్రేమిం చారు?... ఎందరిని అనుభవించి రుచి బాలేదంటూ వదలి నా ప్రేమకు తారస పడ్డారు... నేనెన్నో దాన్ని మీ పాశానికి, ప్రేమకు బలికాబోయేదాన్ని?" అంది ఛీత్కరిస్తూ దివ్య.

"దివ్యా... చాలా ఎక్కువగా మాట్లాడుతున్నావు. మనం ప్రేమికులం. ఒకరి నొకరం ఇష్టపడ్డాం..." అంటూండగనే మధ్యలో "అందుకే బాధపడుతున్నాను. "ప్రేమ గుడ్డిది" అని ఊరికే అంటారా పెద్దలు. ఇంకా నయం. నీ దాహానికి నేనూ బలయి, శీలం కోల్పోయి సంఘంలో అందరి లాంటి ఓ అనాథగా మిగిలి పోలేదు... గుడ్‌బై నీకూ నీ ప్రేమకూ.... ప్రేమ కథలన్నీ ఒకటే... ఎప్పుడూ వేరు కావు..." అంటూ వెళ్ళి పోయింది వెనక్కయినా చూడ కుండా. తన ఎత్తు పారనందుకు, అందరిలాంటి అమ్మాయి కానందుకు దివ్యనే చూస్తూండిపోయాడు వెళ్ళిపోతూంటే.

*


రచయిత్రి చిరునామా
జి. రామలక్ష్మి
H.No: 2-2-1144/27/1
ఫ్లాట్ నెం. 306
విజయ అపార్ట్‌మెంట్స్
న్యూ నల్లకుంట
హైదరాబాద్ - 44


## 'ఆడ'పిల్ల

అమ్మా!
గాఢనిద్రలో ఉలికిపడ్తే
జోలపాడి నిద్రపుచ్చి,
కడుపుచూసి అన్నం పెట్టి,
ఏడుమల్లెలఎత్తున పెంచావు సరే!
నీకు సుస్తీ చేసి మంచానపడ్తే,
సేవ చేయాలనే ఉంది, కాని-
నీ అల్లుడి అనుమతి లేదే!!

—పద్మజ

## నా నష్టం సంగతి ఆలోచించు!

హాస్యప్రియత్వానికి, అబ్రహాం లింకన్‌నే చెప్పి మరొకరిని చెప్పాలంటారు.

రాజకీయాలలో ఎంత అవమానకరమైన పరిస్థితిని ఎదుర్కోవలసిన పరిస్థితి వచ్చినా, అబ్రహాం లింకన్ వొణకడం, బెణకడం వుండేది కాదు! పైగా చెణుకులు విసిరే వాడు!

అబ్రహాం లింకన్ ఎలక్షన్ ఖర్చు కోసం ఒకసారి ఆయన అనుచరులు, సభికుల నుంచి తలా ఒక డాలరు డబ్బును, ప్రవేశ రుసుముగా వసూలు చేశారు.

అయితే ఆ రోజు సభికుల్లో అంత వరకు లింకన్ ముఖాన్ని చూడని ఒక పల్లెటూరి రైతు వేదిక మీదున్న ఫలానా వ్యక్తి అబ్రహాం లింకన్ అని తెలిసి ఖంగుతిని, "ఇంత కురూపి ముఖం చూసింది కాక, దానికి ఒక డాలరు కూడానా?" అన్నాడు కోపంగా. సభ క్షణాల్లో నిశ్శబ్దమై పోయింది.

వెంటనే లింకన్ ఊరుకోకుండా "ఒక్కసారి ఈ వేళ యీ ముఖం చూసి, డాలర్ ఇవ్వటానికే బాధపడుతున్నావు! ఈ ముఖం ఇన్నేళ్ళుగా చూసుకుంటున్నాను... మరి దానికి ఇన్నాళ్ళుగా నేను ఏ ఆదాయం పొందకపోవటంతో నేనెంత నష్టపోతున్నానో అదీ ఆలోచించు మిత్రమా?" అన్నాడు.

సభ నవ్వుల్లో మునిగిపోయింది.

లింకన్ హాస్యప్రియత్వాన్ని అభినందిస్తూ ఆ సభికులు మళ్ళీ వేల డాలర్లు ఎలక్షన్ ఖర్చు కోసం సమర్పించారు.

—ఎం.డి. సౌజన్య


కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్